

BM
BABU MOVIES
బాబూ మూవీస్
"ఉండమ్మా బొట్టుపెడతా"

న టీ న టు లు :

కృష్ణ,
నాగభూషణం,
పద్మశ్రీ నాగయ్య,
ధూళిపాళ,
అర్జా జనార్ధనరావు,
చలం,
సాక్షి రంగారావు,
శ్రీమతి జమున,
జా న కి,
సూర్యకళ,
మీనాకుమారి
సూర్యకాంతం(గెస్టు)

కథా సంగ్రహం

"శ్రీశైలం మల్లన్న శిరసొంచేనా
చేనంతా గంగమ్మ వానా॥
తిరుమలపై వెంకన్న కనువిప్పేనా
కరుణించు ఎండా వెన్నెలలైనా॥॥"

ఆ భూదేవిని నమ్ముకుని, కాయకష్టం చేసి శ్రమించే ప్రతి రైతూ పాడుకునే పదం అది॥

అలాగే దశరధరామయ్య గారి నలుగురు కొడుకులు, కోడళ్లు, మనుమలూ, మనుమరాళ్లూ — మగా, ఆడా, చిన్నా, పెద్దా అందరూ నడుములు గట్టి, నాగళ్లు పట్టుకుని శ్రీశైలం మల్లన్న చల్లని దయతో, తిరుమల వెంకన్న కరుణతో ఆ సంవత్సరం విరివిగా పంటలు పండించారు.

ప్రభుత్వం అది గుర్తించి దశరధరామయ్యగార్కి "కృషిక్ పండిట్" బిరుదునివ్వ నిశ్చయించింది.



కాని, "తాను ఈ పొగడ్తలకు, సన్మానాలకు అర్హుడ్ని కాదని, నిజంగా ఈ బిరుదుకు, అభినందనకు అర్హురాలు తన మనమరాలు చిరంజీవి లక్ష్మి" అని—"తన కొడుకులు, కోడళ్ళు మొదటినుంచి వారి బాధ్యతలను గుర్తించి సంసారాలు చేసుకోలే దని, అంతా తన నాల్గవ కోడలు లక్ష్మి తన యింట అడుగు పెట్టిన తర్వాత ఏర్పడిన పరిణామ" మని చెబుతాడు

శ్రీనివాసులు పెద్దకొడుకు. ఆయన భార్య తులశమ్మ. శ్రీనివాసులుకు పగల స్తమానం పేకాట తప్పించి మరో పనిలేదు. ఆస్థి కరిగిపోతున్నా మనిషి అరిగి పోలేదు. తులశమ్మకు పూజా మందిరం ముందు కూచుని శ్లోకాలు, స్తోత్రాలు వల్లించటం తప్ప మరో పనిలేదు. పత్రీ, పుష్పాలతో దేవుడ్ని కొలిచిందేగాని, పనీ, పాటతో యిల్లూ, వాకిలీ సరిదిద్దుకోలేదు.



వెంకటేశ్వర్లు రెండో కొడుకు. అతని భార్య శేష, వెంకటేశు కండలు చూపించి, దడిపించి బ్రతుకుతాడు. ఇవ్వాల్టిది. రేపటిది అంతా తాగుడుకే తగలబెడతాడు. అదే అతని వ్యాపకం! పగలంతా కీచులాడుకుని, రాత్రంతా భర్త సాంగత్యంలో గడప టమే శేష దినచర్య!!

ఆంజనేయులు మూడో కొడుకు. ఆతని భార్య సుమతి. ఆంజనేయులు మోజుపడి ఆమెను పెళ్లాడాడు. ఇంటిని అంటిపెట్టు కుని, ఇల్లూ వాకిలీ సరిదిద్దుకోవటంలో సతమతమవుతున్న ఇల్లాలిని చూసి జాలిపడేది సుమతి! అందుకే సుమతిమీద జాలివేసి, ఆమెను నొప్పించకుండా, యింటిపని, వంటపని ఆంజనేయులే చూసుకునేవాడు!



కృష్ణ నాలుగో కొడుకు.... అప్పటికింకా పెళ్ళికాలేదు.... తన భాగానికొచ్చిన పొలాన్ని నమ్ముకుని, తండ్రిని తనే పోషిస్తున్నాడు. బాధ్యత తెలియని కొడుకులను, కోడళ్ళనుచూసి బాధపడుతున్న తండ్రికి కృష్ణ ఎడారిలో చల్లనిసీడ। మనసుకున్న సౌందర్యాన్ని ప్రేమించి, తన ప్రేమను తన మనసులోనే పదిలపరచుకునే కృష్ణ అందరికీ ప్రేమపాత్రుడు.



లక్ష్మి ఆ వూళ్ళో హరిదాసు కూతురు. తండ్రిచాటు బిడ్డ. సంప్రదాయ సిద్ధంగా పెరిగిన పిల్ల....

శుచి, శుభ్రంవున్న యింట్లో శ్రీ మహాలక్ష్మి కొలువుంటుందని నమ్మిన ఆంధ్రుల ఆడపడుచు; "అడుగడుగున గుడివుంది, అందరిలో గుడివుంది" అని నమ్మిన ఆదర్శయువతి.

హరిదాసు రోజూ వూళ్లో భిక్షాటనచేసేవాడు. ఆ వచ్చిన బియ్యాన్ని పాపాయమ్మకు అమ్ముకుని ఆ డబ్బు ఆ మెదగ్గరేకూడ బెట్టాడు.



పాపాయమ్మ చాలా వ్యాపారాలు చేస్తుంది. కాఫీ, ఫలహారాల దగ్గర్నుంచి, "రూపాయి సోడాల"దాకా ఆమెదగ్గర దొరుకుతాయి! ఎవరింట్లోనన్నా ఏ పట్టుచీరో, ఏ వెండి గ్లాసో కనిపించకపోతే, అవి సరాసరి పాపాయమ్మ యింటికి (ఓ అయిదుకో, పదికో) చేరివుంటాయని చాలా మందికి నమ్మకం.

హరిదాసు కూతురు లక్ష్మికి సంబంధం స్థిరపరచుకుని, పాపాయమ్మను తను దాచుకున్నడబ్బు ఇవ్వమని అడిగాడు - పాపాయమ్మ అతన్ని మోసం చేసింది. తనవద్దడబ్బే దాచలేదంది. దాంతో ఒళ్లుతెలియని హరిదాసు ఆమెపై చేయిచేసుకున్నాడు. "తన దగ్గర డబ్బుకాజేయ్యటానికి తనను కొట్టాడనే" పాపాయమ్మ ఫిర్యాదుతో హరిదాసు అరెస్టయ్యాడు.

పీటలమీదపెళ్లి చెడిపోయింది.

హతాశురాలైన లక్ష్మి, తన తండ్రికొచ్చిన అపవాదును భరించలేక ఆత్మహత్యకు పూనుకుంది. సమయానికి కృష్ణ ఆమెను కాపాడాడు. దశరథరామయ్య అదేముహూర్తానికి లక్ష్మిని కృష్ణకిచ్చి పెళ్లి చేశాడు.



దాంతో దశరధరామయ్యగారింట్లో పెద్ద తుఫాను లేచింది. తులశమ్మ, శేషు, సుమతి– అందరూ "ఒకముష్టివాడికుతుర్ని తమ యింటికి కోడలుగా తెస్తారా!" అని నిరసన తెలియబరచారు.... నిష్ఠూరంగా మాట్లాడారు....నిర్దాక్షిణ్యంగా ప్రవర్తించారు....

కొత్తకోడలు, కనీసం పసుపునీళ్లయినా తీయించుకునే అదృష్టానిక్కూడా నోచుకోకుండా అత్తవారింట అడుగుపెట్టింది!

ఎక్కడచూసినా దుమ్ము, ధూళితో నిండిన పట్టింట నడిచి తన "యింట" చేరింది!!

మగపని మగవాడు, ఆడపని ఆడది చేయకుండా మనుగడ సాగిస్తున్న ఆ చూరుకింద తన "కొత్త" జీవితంలో మొదటిరోజు ప్రారంభమయింది!!!

హరిదాసు జైలునించి తిరిగొచ్చాడు. దిక్కులేనిదాన్ని చేసి పోయాననుకున్న తన కూతురుకు, భగవంతుడే తన మందిరంలో యింత చోటు చూపించినందుకు మురిసిపోయాడు. కట్నాలు, కానుకలు, సారెలు, సంబారాలు యివ్వలేని తన దుస్థితిని తలుచుకుని విలపించాడు. మట్టితోచేసిన ఒకలక్ష్మి విగ్రహాన్ని కానుకగాయిచ్చి, ఆ శ్రీదేవి సిరిసంపదలు తన బిడ్డకివ్వాలని మొక్కాడు.

తండ్రియిచ్చిన విగ్రహాన్ని మనసారా ఆరాధించింది లక్ష్మి. ముష్టివాడిచ్చిన మట్టిబొమ్మను చూసి ముగ్గురు కోడళ్లు మూతిముడిచి, లక్ష్మిని దుయ్యబట్టారు!

లక్ష్మికి అంతయింటిలోనూ, తన తోడికోడళ్ల పిల్లలే ఆప్తులయ్యారు. అశుభం, శుభంతెలియని ఆపసివాళ్లే ఆమెకు చేరువయ్యారు. ఇల్లూ, వాకిలీ, ఒళ్లూ, మనసు పరిశుభ్రంగా వుంచేనే ఆ పరమాత్మ హర్షిస్తాడని వాళ్ళకు నేర్పింది.... చేసిచూపించింది....

ఇంటికి దీపంగా, భర్తకు నీడగా మనుగడ సాగించింది.

అయితే తోడికోడళ్ళను మెప్పించలేకపోయింది! వాళ్ళను మార్చలేకపోయింది!!

మంచి మనసును, మంచితనాన్ని అర్థంచేసుకోలేని యిందరి మధ్య చిరునవ్వుతో లక్ష్మి ఎలా మనుగడసాగించిందీ, అపహాస్యాలను, అవమానాలను భరించి చిత్తశుద్ధితో ఎలా కాపురం చేసిందీ, భూదేవిని, శ్రీదేవిని మెప్పించి ఆ యింట సిరిసంపదలను ఎలా నిలబెట్టిందీ—

వెండి తెరమీాద చూడండి!

పాటలు

పాట నెం. 1

రచన : శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి   పాడినవారు : ఘంటసాల,
సుశీల, కోరస్

అతను : శ్రీశైలం మల్లన్న శిరసొంచేనా
చేనంతా గంగమ్మా వానా
శ్రీశైలం మల్లన్న శిరసొంచేనా
చేనంతా గంగమ్మా వానా

ఆమె : తిరుమలపై వెంకన్న కనువిప్పేనా
కరుణించు ఎండా వెన్నెలలై నా
తిరుమలపై వెంకన్న కనువిప్పేనా
కరుణించు ఎండా వెన్నెలలై నా

ఇద్దరు : శ్రీశైలం మల్లన్న శిరసొంచేనా
చేనంతా గంగమ్మా వానా

అతను : కదిలొచ్చి - కలిసొచ్చి
కలుపులు తీసేరో - కలవారి కోడళ్ళు

ఆమె : నడుమొంచి చెమటోడ్చి
నాగళ్లపట్టేరో నాజూకు దొరగార్లు

అతను : కదిలొచ్చి - కలిసొచ్చి
కలుపులు తీసేరో-కలవారి కోడళ్లు - కలవారి కోడళ్లు

ఆమె : నడుమొంచి చెమటోడ్చి
నాగళ్లపట్టేరో - నాజూకు దొరగార్లు

అతను : దంచకుండ నలిగేనా ధాన్యాలు -
దంచకుండ నలిగేనా ధాన్యాలు

ఆమె : వంచకుండ వంగేనా ఆ ఒళ్లు - ॥శ్రీశైలం॥

అతను : ఏటికైన ఏతాము ఎత్తేవాళ్లం
మేమూ అన్నదమ్ములం

ఆమె : ఏడేడు గరిసెల్లూ నూర్చేవారం
మేమూ అక్కాచెల్లెళ్లం

అతను : ఏటికైన ఏతాము ఎత్తేవాళ్లం
మేమూ అన్నాదమ్ములం

కోరస్ : మేమూ అన్నదమ్ములం

ఆమె : ఏడేడూ గరిసెల్లూ నూర్చేవారం
మేమూ అక్కాచెల్లెళ్లం

పాట నెం. 2

రచన: శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి
పాడినవారు :
శ్రీ బాల సుబ్రహ్మణ్యం, సుశీల, కోరస్.

రావమ్మా మహాలక్ష్మీ రావమ్మా
రావమ్మా మహాలక్ష్మీ రావమ్మా
నీ కోవెల ఈ యిల్లు కొలువై వుందువుగాని
నీ కోవెల ఈ యిల్లు కొలువై వుందువుగాని
కొలువై వుందువుగాని – కలుములరాణి ॥రావమ్మా॥
గురివిందా పొదకిందా – గొరవంకా పలికే
గోరింట కొమ్మల్లో కోయిల్లు పలికే
గురివిందా పొదకిందా గొరవంకా పలికే –
గోరింట కొమ్మల్లో కోయిల్లు పలికే
తెల్లారి పోయింది–పల్లె లేచింది–తెల్లారి పోయింది–
పల్లె లేచింది
పల్లియలో ప్రతియిల్లు కళ్లు తెరచింది ॥రావమ్మా॥
కడివెడు నీళ్లూ కలాపిచల్లి గొబ్బిళ్లో గొబ్బిళ్ల
కావెడు పసుపూ గడపకుపూసి గొబ్బిళ్లో గొబ్బిళ్ల
కడివెడు నీళ్ళూ కలాపి చల్లి గొబ్బిళ్లో గొబ్బిళ్ల
కావెడు పసుపూ గడపకు పూసి గొబ్బిళ్లో గొబ్బిళ్ల

ముత్యాల ముగ్గుల్లో - ముగ్గుల్లో గొబ్బిళ్లు
ముత్యాల ముగ్గుల్లో - ముగ్గుల్లో గొబ్బిళ్లు
రతనాల ముగ్గుల్లో - ముగ్గుల్లో గొబ్బిళ్లు
రతనాల ముగ్గుల్లో - ముగ్గుల్లో గొబ్బిళ్లు ॥రావమ్మా॥

కృష్ణార్పణం

పాడిచ్చే గోవులకు పసుపూ కుంకం -
పనిచేసే బసవనికి పత్రిపుష్పం
గాదుల్లో ధాన్యం కావిళ్లా భాగ్యం
గాదుల్లో ధాన్యం కావిళ్లా భాగ్యం
కష్టించే కాపులకూ - కలకాలం సౌఖ్యం -
కలకాలం సౌఖ్యం. ॥రావమ్మా॥

కృష్ణార్పణం

పాట నెం. 3

రచన: శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి పాడినవారు: శ్రీమతి సుశీల.

ఎందుకీ సందెగాలి - సందెగాలి తేలి మురళి
ఎందుకీ సందెగాలి - సందెగాలి తేలి మురళి
తొందర తొందర లాయె - విందులు విందులు చేసే
॥ఎందుకీ॥

ఆగలేక నా లాగే ఊగే ఈ దీపము
ఆగలేక నా లాగే ఊగే ఈ దీపము
పరుగు పరుగునా – త్వర త్వరగా
ప్రభుని పాదముల వాలగ
తొందర తొందర లాయె – విందులు విందులు చేసే
॥ఎందుకీ॥

ఏ నాటిదో గాని – ఆ రాధా పల్లవ పాణీ
ఏ మాయెనో గాని – ఆ పిల్లన గ్రోవిని విని
ఏ నాటిదోగాని – ఆ రాధా పల్లవ పాణీ
ఏ మాయెనో గాని – ఆ పిల్లన గ్రోవిని విని
విని – విని
ఏదీ ఆ యమున
యమున హృదయమున గీతిక
ఏదీ బృందావనమిక – ఏదీ విరహ గోపిక ॥ఎందుకీ॥

పాట నెంబరు : 4

రచన : శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి. పాడినవారు : శ్రీమతి సుశీల, బాలసుబ్రహ్మణ్యం.

కృష్ణ : చుక్కలతో చెప్పాలని –
లక్ష్మి : ఏమనీ ?

కృ : ఇటు చూస్తే తప్పనీ -

ల : ఎందుకనీ ?

కృ : ఇక్కడ ఏకాంతంలో ఏమో ఏమేమో అనీ ॥చుక్కలతో॥

కృ : చెదిరే ముంగురులూ కాటుకలూ
నుదురంతా పాకేటీ కుంకుమలూ

ల : సిగపాయల పూవులే సిగ్గుపడేనూ
చిగురాకుల గాలులే ఒదిగొదిగేనూ

కృ : ఇక్కడ ఏకాంతంలో ఏమో ఏమేమో అనీ ॥చుక్కలతో॥

ల : మనసులో ఊహ కనులు కనిపెట్టే వేళ
చెవిలో ఒక చిన్నకోర్కె చెప్పేసే వేళ

కృ : మిసిమి పెదవి మధువులు తొణికేనని
పసికట్టే తుమ్మెదలూ ముసిరేననీ
ఇక్కడ ఏకాంతంలో ఏమో ఏమేమో అనీ ॥చుక్కలతో॥

పాట నెం. 5

రచన : శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి. పాడినవారు : శ్రీమతి పి. సుశీల.

లక్ష్మి : అడుగడుగున గుడి వుంది
అందరిలో గుడి వుంది

ఆ గుడిలో దీపముందీ
అదియే దైవం ॥అడుగడుగున॥
ఇల్లూ వాకిలి ఒళ్ళూ మనసూ
ఈశుని కొలువనిపించాలి
ఎల్లవేళలా మంచు కడిగినా
మల్లెపూవులా వుంచాలి
దీపం మరి మరి వెలగాలి
తెరలూ పొరలూ తొలగాలి ॥అడుగడుగున॥
తల్లీ తండ్రీ గురువు పెద్దలూ
పిల్లలు కొలిచే దైవం
కల్లా కపటం తెలియని పాపలు
తల్లులు వలచే దైవం
ప్రతి మనిషే నడిచే దైవం
ప్రతి పులుగూ ఎగిరే దైవం ॥అడుగడుగున॥

పాట నెంబరు : 6

రచన : శ్రీదేవులపల్లి కృష్ణశాస్త్రి. పాడినవారు : శ్రీమతి పి. సుశీల,
శ్రీ బాలసుబ్రహ్మణ్యం.

లక్ష్మి : చాలులే – నిదురపో
జాబిలి కూనా ॥చాలులే॥

ఆ దొంగ కలవ రేకుల్లో తుమ్మెదలాడేనా
నీ సోగకనుల రెప్పల్లో తూనీగ లాడేనా ॥చాలులే॥

ఆ దొంగ కలువ రేకుల్లో తుమ్మెదలాడేనా
నీ సోగకనుల రెప్పలో తూనీగ లాడేనా
తుమ్మెద లాడేనా - తూనీగ లాడేనా
అంత దవ్వునుంచే అయ్యాడుగులు తెలిసేనా
ఓసి- వేలెడేసి లేవు - బోసి నవ్వులదానా
అంత దవ్వునుంచే అయ్యాడుగులు తెలిసేనా
ఓసి వేలెడేసి లేవు - బోసి నవ్వులదానా
మూసే నీకనుల - ఎటుల - పూసేదే నిదర - అదర
జాబిలి కూనా
ఆ దొంగ కలవ రేకుల్లో తుమ్మెదలాడేనా -
నీ సోగ కనుల రెప్పల్లో తూనీగ లాడేనా -
తుమ్మెద లాడేనా- తూనీగ లాడేనా

కృష్ణ: అమ్మను బులిపించి - నీ అయ్యను మరిపించావే
కానీ చిట్టితమ్ముడొకడు నీ తొట్టిలోకి రానీ
అమ్మను బులిపించి - నీ అయ్యను మరిపించావే
కానీచిట్టితమ్ముడొకడు నీ తొట్టిలోకిరానీ

లక్ష్మి : ఔరా.... కోరికలు కలలు
తీరా నిజమయితే - అయితే
జాబిలి కూనా, ॥ఆ దొంగ కలవ॥

పాట నెం. 7

రచన : శ్రీ దేవులపల్లికృష్ణశాస్త్రి. పాడినవారు: ఘంటసాల,సుశీల,
కోరస్,

కృష్ణ : గంగమ్మా రా - గంగమ్మా రా - గంగమ్మా రా
పాతాళ గంగమ్మ రా రా రా
ఉరికురికి ఉబికుబికీ రా రా రా -

లక్ష్మి : పగపట్టే పాములే పైకి పాకి
పరుగెత్తే జింకల్లే దూకీ దూకి - ॥పాతాళ గంగమ్మ॥

కృ : వగరుస్తూ గుండెదాక పగిలిందీ నేల
సెగలొచ్చీ పొగలొచ్చి సొగసిందీ నేల
వగరుస్తూ గుండెదాక పగిలిందీ నేల
సెగలొచ్చీ పొగలొచ్చి సొగసిందీ నేల

ల : సోలిన ఈ చేనికీ - సొమ్మసిల్లిన భూమికీ
సోలిన ఈ చేనికీ - సొమ్మసిల్లిన భూమికీ
గోదారి గంగమ్మా - సేదా తీర్చావమ్మా

ఇద్దరు : పాతాళ గంగమ్మా రా రా రా
ఉరికురికీ ఉబికుబికీ రా రా రా
పాతాళ గంగమ్మా రా రా రా

ల : శివమూర్తీ జటనుంచి - చెదరీవచ్చావో
శ్రీదేవి దయలాగా సిరులే తెచ్చావో
శివమూర్తీ జటనుంచి చెదరీ వచ్చావో -
శ్రీదేవి దయలాగా సిరులే తెచ్చావో

కృ : అడుగడుగున బంగారం - ఆకుపచ్చని సింగారం
అడుగడుగున బంగారం - ఆకుపచ్చని సింగారం
తొడగవమ్మ ఈ నేలకు - సశ్యశ్యామల వేషం


అంతా : పాతాళ గంగమ్మా రా రా రా
ఉరికురికీ ఉబికుబికీ రా రా రా
పగబట్టే పాముల్లే పైకి పాకీ
పరుగెత్తే జింకల్లే దూకీ దూకీ
పాతాళ గంగమ్మా రా రా రా ,

పాటల పుస్తకం వెల : 15 పైసలు

సాంకేతిక నిపుణులు:

కథ	:	దత్తా కులకర్ణి
మాటలు	:	యన్. ఆర్. నంది
పాటలు	:	దేవులపల్లి కృష్ణశాస్త్రి
సంగీతం	:	కె. వి. మహదేవన్
కళ	:	తోట
కూర్పు	:	కోటగిరి గోపాలరావు
నృత్యం	:	కె. యస్. రెడ్డి
కెమేరా	:	కె. యస్. రామకృష్ణారావు
దర్శకత్వం	:	కె. విశ్వనాథ్ బి. యస్‌సి.
నిర్మాత	:	సి. సుందరం

'స్వతంత్ర' విజయవాడ-4.



ఆదుర్తి సుబ్బారావు సమర్పించు

బాబూ మూవీస్

"ఉండమ్మా బొట్టుపెడతా"

సి. సుందరం కె. విశ్వనాథ్ కె.వి. మహదేవన్